క్లుప్తంగా

రాష్ట్ర స్థాయి కళా ఉత్సవ్ పోటీలకు విద్యార్థుల ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న ఎంఈఓ, ఉపాధ్యాయులు

కోదాడ రూరల్ : గత రెండు రోజులుగా జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో జరిగిన కళా ఉత్సవ్ పోటీల్లో కోదాడ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు పలు విభాగాల్లో ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులు పి.అక్షయ్, ఎస్‌డీ.సాధిక్, పి.హరీష్‌లను శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఈఓ సలీం షరీఫ్, హెచ్‌ఎం మార్కండేయలు అభినందించారు.

యరగాని నాగన్నకు గౌరవ డాక్టరేట్



నాగన్నకు గౌరవ డాక్టరేట్ అందజేస్తున్న సంస్థ చైర్మన్ ఆలూరి విల్సన్

హుజూర్‌నగర్ : ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, హుజూర్‌నగర్‌కు చెందిన యరగాని నాగన్నకు గౌరవ డాక్టరేట్ లభించింది. గత ముప్పై ఏళ్లుగా ఆయన చేపడుతున్న సామాజిక సేవలను గుర్తించిన ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ తెలంగాణ స్వచ్ఛంద సేవా సంస్థ ఆయనకు శుక్రవారం హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్‌లోని ఎలైడ్ ఆర్టిస్ట్ ఆడిటోరియం కళా వేదికలో జరిగిన కార్యక్రమంలో గౌరవ డాక్టరేట్‌ను అందజేసింది. కార్యక్రమంలో ఆ సంస్థ చైర్మన్ ఆలూరి విల్సన్, సినీ డైరెక్టర్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఐడీ కార్డులు, బెల్ట్‌లు పంపిణీ



ఐడీ కార్డులు, డైరీలు పంపిణీ చేస్తున్న హెచ్‌ఎం, ఆలోచన ఫౌండేషన్ సభ్యులు

చిలుకూరు : మండలంలోని ఆచార్యులగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం గ్రామానికి చెందిన ఆలోచన ఫౌండేషన్ చైర్మన్ మొలుగూరి నాగరాజు, ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ యూనియన్ కోదాడ డివిజన్ అధ్యక్షుడు పిల్లుట్ల వెంకన్నతో పాటు పాఠశాల పూర్వ విద్యార్థులు ఐడీ కార్డులు డైరీలు, బెల్ట్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కల్లు రామిరెడ్డి, చైర్ పర్సన్ మైలారిశెట్టి నాగమణి, గ్రామ పెద్దలు మైలారిశెట్టి ఎలమందయ్య, గట్టు వీరయ్య, వెంకటరామ నర్సయ్య, భిక్షం, కృష్ణయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రుద్రాభిషేకానికి రావాలని ఆహ్వాన పత్రిక అందజేత

హుజూర్‌నగర్ : పట్టణంలో ఈనెల 27వ తేదీన జరగబోయే మహా రుద్రాభిషేకానికి ముఖ్య అతిథిగా రావాలని కోరుతూ మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లి అర్చన రవికి శుక్రవారం నిర్వహణ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రిక అందజేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు వి.నాగేశ్వరరావు, వై.విజయ్, కె.సుధాకర్, పి.వెంకటేశ్వర్లు, జి.అప్పారావు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కమిటీలో సీనియర్లను నియమించాలి

మఠంపల్లి : మండలంలోని రఘునాథపాలెంలో ఏర్పాటు చేస్తున్న ఇందిరమ్మ కమిటీలో సీనియర్లను నియమించాలని కోరుతూ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మఠంపల్లిలో ఎంపీడీఓకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బొబ్బా రవీందర్‌రెడ్డి, నాయకులు పకీర్‌అహ్మద్, జమీల్, లక్ష్మయ్య, నరసింహారావు, శ్రీనివాసరెడ్డి, కిషన్, పున్నయ్య, సీతారామరెడ్డి, అచ్చయ్య, మన్సూర్‌అలీ, తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్, సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన



మాట్లాడుతున్న ఎస్‌ఐ యాదవేందర్‌రెడ్డి

మోతె : జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు మండలంలోని నామవరం గ్రామంలో శుక్రవారం డ్రగ్స్, సైబర్ నేరాల నియంత్రణపై కళాజాతా బృందం సభ్యులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మోతె ఎస్‌ఐ యాదవేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలన్నారు. సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డుల వివరాలు ఇతరులకు తెలపవద్దన్నారు. సైబర్ మోసాల బారిన పడితే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేయాలన్నారు. మహిళలు వేధింపులకు గురైతే 100కు డయల్ చేయాలన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబల్ శ్రీను, కోటయ్య, కానిస్టేబుల్ రామనర్సయ్య, కళా బృందం సభ్యులు పాల్గొన్నారు.

పబ్లిక్ క్లబ్ కార్యవర్గంలో పంచాయితీ

- అధ్యక్షుడు మినహా ఇతర కార్యవర్గం రాజీనామా
- నవంబర్ 3న జనరల్ బాడీ సమావేశానికి నిర్ణయం



కోదాడ పబ్లిక్ క్లబ్

కోదాడ : కోదాడ పబ్లిక్ క్లబ్ కార్యవర్గంలో లుకలుకలు ప్రారంభమయ్యాయి. ఈ క్లబ్‌లో కోదాడ పట్టణ ప్రముఖులు సభ్యులుగా ఉన్నారు. ఎనిమిది నెలల క్రితం ఏర్పాటైన నూతన కార్యవర్గంలో అధ్యక్షుడితో ఇతర కార్యవర్గ సభ్యులు విభేదించారు. దీంతో వారం రోజుల క్రితం అధ్యక్షుడు మినహా ఇతర కార్యవర్గ సభ్యులు రాజీనామా చేశారు. దీనిపై చర్చించడానికి నవంబర్ 3న జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేయనున్నారు. దాదాపు 200 మంది సభ్యులున్న ఈ క్లబ్‌లో అధ్యక్ష, కార్యదర్శులను సామాజిక వర్గాల వారీగా ఎన్నుకుంటారు. నూతన కార్యవర్గం ఏర్పాటు విషయంలో గత ఎన్నికల ముందు అప్పటి కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌కు మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావుకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగి ఆ ఎన్నిక వాయిదా పడింది. అసెంబ్లీ ఎన్నికల అనంతరం ఫిబ్రవరిలో గాయం పట్టాభిరెడ్డిని అధ్యక్షుడిగా, బొల్లు రాంబాబును కార్యదర్శిగా ఎన్నుకున్నారు.

సామాజిక వర్గాల వారీగా విడిపోయి..

కోదాడ పబ్లిక్ క్లబ్‌లో గతంలో పేకాట జోరుగా సాగేది. క్లబ్‌కు లక్షల్లో ఆదాయం ఉండేది. దీంతో అధ్యక్ష, కార్యదర్శి పదవులకు డిమాండ్ ఉండేది. టీఆర్‌ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత పేకాట బంద్ కావడంతో క్లబ్‌కు ఆదాయం లేకుండా పోయింది. ఇక కోదాడ పట్టణ శివారులో కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన క్లబ్ నూతన భవనం పూర్తి కాలేదు. దీని నిర్మాణానికి దాదాపు రూ.5 కోట్లు ఖర్చు చేశారు. అయినా పూర్తి కాకపోవడంతో పబ్లిక్ క్లబ్ నిర్వాహకులు ప్రస్తుతం దానిని 11 వేల ఐదు వందల రూపాయలకు అద్దెకు ఇస్తున్నారు. నిర్మాణానికి రూ.5 కోట్లు ఖర్చు పెట్టి రూ.11 వేలకు అద్దెకు ఇస్తున్నారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం క్లబ్ నిర్వహణకు నగదు కూడా లేక ఇబ్బంది పడుతున్నారు. ఇదిలా ఉండగా పబ్లిక్ క్లబ్‌కు అనంతగిరి రోడ్డులో ఉన్న ఆడిటోరియంను లీజుకు ఇచ్చే విషయంలో, ఆర్థిక వ్యవహారాల్లో క్లబ్ కార్యవర్గ సభ్యులకు, అధ్యక్షుడి మధ్య ఏర్పడిన అభిప్రాయ భేదాలతో కార్యవర్గ సభ్యులు 10 మందితో పాటు కార్యదర్శి కూడా రాజీనామా చేశారు. ప్రస్తుతం అధ్యక్షుడు ఒక్కరు మాత్రమే ఉన్నారు. క్లబ్ సభ్యులు కూడా సామాజిక వర్గాల వారీగా విడిపోయి ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకుంటున్నట్లు సమాచారం. పబ్లిక్ క్లబ్ జోరుగా నడుస్తున్న సమయంలో చక్రం తిప్పిన క్లబ్ ఉద్యోగి ఒకరు కార్యవర్గ సభ్యుల మధ్య విభేదాలకు కారణమని క్లబ్ సభ్యులే ఆరోపిస్తున్నారు. కోదాడలో జరిగే అన్ని రకాల రాజకీయ, సామాజిక చర్చలకు వేదికగా నిలిచే పబ్లిక్ క్లబ్‌లో చోటు చేసుకున్న తాజా పరిణామాలు కోదాడలో చర్చనీయాంశంగా మారాయి.

రాజీనామా చేసిన మాట వాస్తవమే

కోదాడ పబ్లిక్ క్లబ్ కార్యవర్గంలో ఉన్న 10 మంది సభ్యులు రాజీనామా చేశారు. తరువాత కార్యదర్శి కూడా రాజీనామా చేశారు. దీనిపై చర్చించడానికి నవంబర్ 3న జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేస్తున్నాం. ఇది చిన్న సమస్యే అందరు కూర్చొని మాట్లాడుకుంటాం.

– గాయం పట్టాభిరెడ్డి, పబ్లిక్ క్లబ్ అధ్యక్షుడు

మెరుగైన నష్టపరిహారం ఇప్పించేందుకు కృషిచేస్తా

- ఆర్‌డీఓ శ్రీనివాసులు



హుజూర్‌నగర్ : సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌డీఓ శ్రీనివాసులు

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ (ఎంబీసీ) లిఫ్ట్ పథకంలో భూములు కోల్పోతున్న రైతులకు మెరుగైన నష్టపరిహారం ఇప్పించేందుకు తనవంతుగా కృషిచేస్తానని హుజూర్‌నగర్ ఆర్‌డీఓ శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం చింతలపాలెంలోని రైతు వేదికలో వెల్లటూరు, ఎంబీసీ లిఫ్ట్ పథకం కింద భూములు కోల్పోయే వెల్లటూరు, మల్లారెడ్డిగూడెం రైతులతో సమావేశం నిర్వహించారు. భూమికి నష్టపరిహారం చెల్లించే విషయంపై వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ తమ పొలాలకు మార్కెట్ ధర ప్రకారం నగదు చెల్లించాలని కోరారు. చిన్నచిన్న సమస్యలను పరిష్కరించి రైతులకు అన్యాయం జరగకుండా అధికారులు చూడాలని విన్నవించారు. అనంతరం ఆర్‌డీఓ మాట్లాడుతూ లబ్ధిదారులకు నష్టం జరగకుండా చూస్తామని చెప్పారు. సమావేశంలో తహసీల్దార్ సురేందర్‌రెడ్డి, భూసేకరణ డీటీ శ్రీనివాసరావు, ఐబీ డీఈ ఆనంద్, రైతులు పాల్గొన్నారు.

కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి

కోదాడరూరల్ : రాష్ట్రంలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేసి వారి సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కార్యదర్శివర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఉన్న స్కీం వర్కర్లు, మధ్యాహ్న భోజన, అంగన్‌వాడీ, ఆశ, ఇతర కార్మికులకు కనీస వేతనాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. నిత్యావసర సరులకు ధరలను తగ్గించాలని కోరుతూ ఈ నెల 17 నుంచి 28 వరకు తహసీల్దార్ కార్యాలయాల ఎదుట నిర్వహించబోయే ధర్నాను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎస్.రాంబాబు, కోశాధికారి కోటగిరి వెంకటనారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు రాధాకృష్ణ, శ్రీనివాస్, సోమయ్య, ముత్యాలు ఉన్నారు.

నరసయ్య మృతి పార్టీకి తీరని లోటు



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌కు చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు పాశం నరసయ్య మృతి పార్టీకి తీరని లోటని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్ పట్టణంలో జరిగిన నరసయ్య అంతిమయాత్రలో ఆయన పాల్గొని మాట్లాడారు. నరసయ్య తన జీవితాంతం ఎర్రజెండా నీడలో ఉం కార్యక్రమంలో సీపీఎం నాయకులు నాగారపు పాండు, పారేపల్లి శేఖర్‌రావు, పల్లె వెంకటరెడ్డి, కె.అనంత ప్రకాష్, దుగ్గి బ్రహ్మం, వట్టేపు సైదులు, హుస్సేన్, శీలం శ్రీను, కౌన్సిలర్ త్రివేణి, పీఏసీఎస్ డైరెక్టర్ లక్ష్మి, వెంకటచంద్ర, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్, మాజీ సర్పంచ్ గొట్టె వెంకటరామయ్య, కౌన్సిలర్ జక్కుల వీరయ్య, మాజీ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, జక్కుల మల్లయ్య, జాల గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డిని గెలిపించాలి



మోతె : ఓటరు నమోదును ప్రారంభిస్తున్న పీఆర్టీయూ నాయకులు

చిలుకూరు : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్టీయూ అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జితేందర్‌రెడ్డి, తీగెల నరేష్‌లు కోరారు. శుక్రవారం చిలుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కీలిశెట్టి నాగేశ్వరరావు, సైదానాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్‌రెడ్డి, జిల్లా, మండల నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, మధుసూదన్ రెడ్డి, దయాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఓటరు నమోదు ప్రారంభం

మోతె : ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పీఆర్టీయూ టీఎస్ అభ్యర్థి పింగిలి శ్రీపాల్‌రెడ్డిని గెలిపించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తంగెళ్ల జితేందర్‌రెడ్డి, తీగెల నరేష్ కోరారు. శుక్రవారం మండల పరిధిలోని పలు పాఠశాలలో మోతె మండల శాఖ ఆధ్వర్యంలో ఓటరు నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల శాఖ అధ్యక్షుడు ఊట్కూ రి వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి మడిపల్లి కిరణ్, ప్రధానోపాధ్యాయులు బీఎల్ఎన్ చారి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కొత్తపల్లి రాంరెడ్డి, గోపగాని గిరిగౌడ్, మామిడి శ్రీను, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాలుర గురుకుల పాఠశాలలో..

నేరేడుచర్ల : పట్టణంలోని మహాత్మా గాంధీ జ్యోతిరావ్ పూలే బాలుర గురుకుల పాఠశాలలో శుక్రవారం ఉపాధ్యాయులకు పీఆర్టీయూ నాయకులు టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు హక్కు నమోదుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ మండల అధ్యక్షుడు యడవల్లి సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ.. త్వరలో జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్టీయూ అభ్యర్థి పింగిలి శ్రీపాల్‌రెడ్డికి సంపూర్ణ మద్దతు ప్రకటించనున్నట్లు తెలిపారు. ప్రిన్సిపాల్ పి.శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కట్టా శ్రీనివాస్‌రెడ్డి, మండల కార్యదర్శి మాతంగి సైదులు, మాజీ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు సోమయ్య, ఉమాదేవి, ఓంప్రకాశ్, జగదీష్, రవి, వెంకన్న తదితరులు ఉన్నారు.

బాధ్యతలు స్వీకరించిన విద్యుత్ ఏఈలు



చిలుకూరు : ఏఈ శీనయ్యను సన్మానిస్తున్న అధికారులు, సిబ్బంది

చిలుకూరు : చిలుకూరు మండల నూతన ట్రాన్స్‌కో ఏఈగా శీనయ్య శుక్రవారం ట్రాన్స్‌కో కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. కోదాడ మండలం నుంచి ఆయన బదిలీపై ఇక్కడకు వచ్చారు. అలాగే చిలుకూరు మండల సబ్ ఇంజనీర్‌గా గుండు పరుశురాములు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఏఈ శీనయ్యను లైన్‌మెన్లు, అసిస్టెంట్ లైన్‌మెన్‌లు, సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో లెన్‌మెన్లు, అసిస్టెంట్ లైన్‌మెన్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

పాలకవీడు విద్యుత్ ఏఈగా పందిరి శ్రీనివాస్

పాలకవీడు : పాలకవీడు మండల విద్యుత్ ఏఈగా పందిరి శ్రీనివాస్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇక్కడ విధులు నిర్వహించిన నర్సింహానాయక్ కోదాడ డివిజన్‌కు బదిలీపై వెళ్లారు. నేరేడుచర్ల నుంచి పందిరి శ్రీనివాస్ బదిలీపై ఇక్కడకు వచ్చారు. అలాగే రెండు డిస్ట్రిబ్యూషన్ పరిధిలోని లైన్‌మెన్‌లు బదిలీ కాగా వారి స్థానంలో బొత్తలపాలెం లైన్‌మెన్‌గా వెంకటయ్య, పాలకవీడు లైన్‌మెన్‌గా పిడమర్తి వెంకటేశ్వర్లు బాధ్యతలు చేపట్టారు.

నడిగూడెం విద్యుత్ శాఖ ఏఈగా సైదయ్య

నడిగూడెం : నడిగూడెం మండల విద్యుత్ శాఖ ఏఈగా కందరబోయిన సైదయ్య శుక్రవారం విధుల్లో చేరారు. ఈయన చిలుకూరు నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు. నడిగూడెంలో పనిచేసిన ఎస్‌కె.సైదా కోదాడ రూరల్‌కు బదిలీపై వెళ్లారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు



చౌటపల్లిలో సమావేశమైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు

మఠంపల్లి : మండలంలోని చౌటపల్లి గ్రామంలో అర్హులైన అందరికీ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించేందుకు కృషి చేస్తామని కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొండేటి రామిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ సింగారపు అరుణాసైదులు అన్నారు. శుక్రవారం చౌటపల్లిలోని శ్రీలక్ష్మీనరసింహ కల్యాణ మండపంలో నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశానుసారం ఇందిరమ్మ కమిటీలను నియమించడం జరిగిందని తెలిపారు. అర్హులకు ఇందిరమ్మ ఇళ్లతో పాటు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేసేవిధంగా తీర్మానాన్ని ఆమోదించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్‌లు ఇరిగెల సీతారాంరెడ్డి, వెంకటప్పయ్య, మాజీ ఉపసర్పంచ్ తమ్మర శ్రీనివాసరెడ్డి, నాయకులు మోడె లింగయ్యయాదవ్, నలబోలు నర్సిరెడ్డి, పిచ్చిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, సైదిరెడ్డి, గోపాలకృష్ణ, సైదులు, శంభయ్య, కాశయ్య, కాటయ్య, నాగులుమీరా, నాగయ్య, గోవిందు, ముత్యాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మట్టపల్లి ఆలయంలో నిత్యకల్యాణం

మఠంపల్లి: మట్టపల్లి క్షేత్రంలో శుక్రవారం శ్రీరాజ్యలక్ష్మీ చెంచులక్ష్మీ సమేత శ్రీ ప్రహ్లాదయోగానంద శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకల్యాణాన్ని అర్చకులు వైభవంగా నిర్వహించారు. ముందుగా పూజలు, అభిషేకాలు, ఎదుర్కోలు మహోత్సవం జరిపారు. ఆ తర్వాత కల్యాణతంతు పూర్తిచేశారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు మట్టపల్లి రావు, విజయ్‌కుమార్, ఈఓ నవీన్ అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీ నారాయణాచార్యులు, ఫణిభూషణ మంగాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

రైతులు దళారులకు ధాన్యం అమ్మి నష్టపోవద్దు

- అదనపు కలెక్టర్ బీఎస్ లత



కోదాడరూరల్ : గుడిబండలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ బీఎస్ లత

కోదాడరూరల్ : రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్మి నష్టపోవద్దని అదనపు కలెక్టర్ బీఎస్ లత అన్నారు. శుక్రవారం మండలంలోని గుడిబండ, బాలాజీనగర్‌లలో కోదాడ పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయిస్తే మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ అందుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ సూర్యానారాయణ, తహసీల్దార్ వాజిద్‌అలీ, పీఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, ఏఓ పాలెం రజిని, వైస్ చైర్మన్ నరేష్, డైరెక్టర్లు, రైతులు తదితరులు ఉన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

మఠంపల్లి : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని డీఎస్‌ఓ రాజేశ్వర్, తహసీల్దార్ మంగా రాథోడ్‌లు కోరారు. శుక్రవారం మండలంలోని బక్కమంతులగూడెంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి రూ.500 బోనస్ పొందాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో డీటీ రామిరెడ్డి, రైతులు గోవిందరెడ్డి, ఎల్లారెడ్డి, వెంకటరెడ్డి, ప్రతాపరెడ్డి తదితరులు ఉన్నారు.

మద్దతు ధరతో పాటు బోనస్

హుజూర్‌నగర్ : ప్రభుత్వ ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధరతో పాటు బోనస్ లభిస్తుందని ఆర్డీఓ శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో హుజూర్‌నగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులు ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలని చెప్పారు. గ్రేడ్ ఏ వన్ ధాన్యానికి క్వింటాల్‌కు రూ.2,320 సాధారణ ధాన్యానికి రూ 2,300 మద్దతు ధరతో పాటు సన్న వడ్లకు రూ.500ల బోనస్ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జక్కుల నరేందర్ యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, ఏఎంసీ కార్యదర్శి శ్రీధర్, తహసీల్దార్ కత్తుల నాగేందర్, పౌర సరఫరాల డీటీ రాజశేఖర్, సీఈఓ నరేందర్ రెడ్డి, డైరెక్టర్లు డి.మల్లేశ్వరి, రాయల వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, లచ్చిరాంనాయక్, కౌన్సిలర్లు జక్కుల వీరయ్య, జక్కుల శంభయ్య నాయకులు జక్కుల మల్లయ్య, అధికారులు రైతులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

చిలుకూరు : రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ధృవకుమార్ అన్నారు. శుక్రవారం చిలుకూరు మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం క్వింటాకు కనీస మద్దతు ధర రూ. 2320తో పాటు క్వింటాకు బోనస్ రూ. 500 అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఓ శ్రీధర్, ఏపీఎం నర్సయ్య, ఆర్‌ఐలు సీతయ్య, శ్వేత, ఏఈఓ శిరీష, ఐకేపీ సీసీలు గురుమూర్తి, స్వరూప, కోటేశ్వరి, రైతులు పాల్గొన్నారు.



మఠంపల్లి : బక్కమంతులగూడెంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీఎస్‌ఓ, తహసీల్దార్



హుజూర్‌నగర్ : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఆర్డీఓ శ్రీనివాసులు



చిలుకూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్, తదితరులు

బేతవోలులో..

మండలంలోని బేతవోలు గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం పీఏసీఎస్ చైర్మన్ బజ్జూరి రవీందర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో సీఈఓ కన్నయ్య, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

గడ్డిపల్లిలో..

గరిడేపల్లి : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ బండ కవిత అన్నారు. శుక్రవారం మండలంలోని గడ్డిపల్లి సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. రైతులు తాలు లేకుండా 17 శాతంలోపు తేమ ఉండేలా చూసుకొని ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో చైర్మన్ గంటా సుధాకర్‌రెడ్డి, వ్యవసాయ అధికారి ప్రీతమ్ కుమార్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు పాల్గొన్నారు.



గరిడేపల్లి : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ బండ కవిత


బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం



బదిలీపై వెళ్లిన టీచర్లను సన్మానిస్తున్న ఎంఈఓలు, తోటి ఉపాధ్యాయులు

పాలకవీడు : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు బాలు, వై.రామానుజన్, కె.వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, రాములును సహ ఉపాధ్యాయులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. నేరేడుచర్ల, పాలకవీడు ఎంఈఓలు సత్యనారాయణరెడ్డి, ఇంజమూరి కాటయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటు నమోదుపై అవగాహన



ఎమ్మెల్సీ ఓటు నమోదుపై అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయ సంఘం నాయకులు

గరిడేపల్లి : మండలంలోని పొనుగోడు, గడ్డిపల్లి, రాయినిగూడెం, వెలిదండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆదర్శ పాఠశాల, కేజీబీవీల్లో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్సీ ఓటు హక్కు నమోదుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నూతన ఉపాధ్యాయులకు వారు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బాల సైదిరెడ్డి, మండల అధ్యక్షుడు నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు రేఖ నర్సయ్య, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

సీపీఎం మండల కార్యదర్శిగా బాలునాయక్

మఠంపల్లి : సీపీఎం మఠంపల్లి మండల కార్యదర్శిగా మఠంపల్లి మండలంలోని చెన్నాయిపాలెం గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకుడు మాళోతు బాలునాయక్ ఎన్నికయ్యారు. శుక్రవారం మండలంలోని భీమ్లాతండాలో జరిగిన పార్టీ మండల 8వ మహా సభలో రెండవ సారి మండల కార్యదర్శిగా బాలునాయక్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాండునాయక్, జగన్‌మోహన్ రెడ్డి, తిరుపయ్య, రన్‌మియా, రాము, హరియా, లక్ష్మి తదితరులు ఉన్నారు.

ఎస్టీయూ నాయకుల ప్రచారం

చిలుకూరు : మండలంలోని కొండాపురంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఎస్టీయూ నాయకులు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటు నమోదుపై ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటరు నమోదు పత్రాలను ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు ఓరుగంటి నాగేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి సురగాని లింగయ్యగౌడ్, జిల్లా నాయకులు వాసంశెట్టి నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయుడు జనపనేని రామారావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ ఐస్ సొసైటీ చేయూత

మఠంపల్లి : మండల కేంద్రానికి చెందిన తెలంగాణ మలి దశ ఉద్యమకారుడు పోతబత్తిని శ్రీనివాస్ గత నెలలో రోడ్డు ప్రమాదానికి గురవడంతో అతడి కుడి కాలు తొలగించారు. దీంతో నిరుపేద కుటుంబీకుడైన శ్రీనివాస్ ఇంటి వద్దనే ఉంటూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండడంతో ఓపెన్ ఐస్ సొసైటీ సభ్యులు శుక్రవారం గ్రామంలో రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు అడ్వకేట్ భూక్యా కృష్ణానాయక్, సొసైటీ సభ్యులు సులువ శ్రీను, మట్టపల్లి రవీందర్, షేక్ దస్తగిరి, అబ్దుల్ మజీదు, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేద్దాం

కోదాడరూరల్ : పీడీఎస్‌యూ 50వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కోదాడ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఈ నెల 20న నిర్వహించబోయే సంఘం విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేద్దామని ఆ సంఘం డివిజన్ అధ్యక్షుడు డి.వేణు అన్నారు. శుక్రవారం కోదాడలో కరపత్రం ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సమ్మేళనానికి పీడీఎస్‌యూ పూర్వ, ప్రస్తుత విద్యార్థులు హాజరు కావాలని అన్నారు. కార్యక్రమంలో అక్షయ్, ప్రసాద్, రాఖీ, శివ, భరత్, ఉదయ్ తదితరులు ఉన్నారు.

అర్ధ శతాబ్ది వేడుకలను జయప్రదం చేయాలి

మఠంపల్లి : కోదాడలో అక్టోబర్ 21న, హైదరాబాద్ లోని ఓయూలో 24న నిర్వహించబోయే పీడీఎస్‌యూ అర్ధ శతాబ్ది వేడుకల సభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి ఎం.చందర్ రావు కోరారు. శుక్రవారం మఠంపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన పీడీఎస్‌యూ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో నాయకులు పులి రాఖీ, వేణు, గౌతమ్, సతీష్, నాగరాజు, భీముడు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

28న రాష్ట్ర సదస్సు

నేరేడుచర్ల : హైదరాబాద్‌లోని బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఈనెల 28వ తేదీన జరగబోయే బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనుంజయనాయుడు కోరారు. శుక్రవారం నేరేడుచర్లలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు దంతాల రాంబాబు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను తదితరులు ఉన్నారు.

ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం

నడిగూడెం : ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని పలువురు వక్తలు అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ షిర్డీ సాయి బాబా మందిరం ఆవరణలో ధ్యానంపై 41 రోజుల పాటు శిక్షణ ఇస్తున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కొండా ఉపేందర్, మోత్కూరి శ్రీనివాస్, మండవ వెంకటేశ్వరరావు, లావూరి బాలాజీ, అనంతుల కృష్ణయ్య, బెల్లంకొండ సత్యనారాయణ, బుస్సా మహేష్, గజ్జి అప్పారావు, దేవరంగుల వీరన్న, సైదులు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.